కొండల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీ

నాలుగు బస్తీల్లో శరవేగంగా సర్వే

- అనువైన ప్రాంతాన్ని గుర్తించేందుకు కసరత్తు
- నెల రోజుల్లో అంచనాలు, డిజైన్లు



గురుబ్రహ్మనగర్‌లో సర్వే నిర్వహిస్తున్న హౌసింగ్, రెవెన్యూ అధికారులు

బంజారాహిల్స్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ఈ పేర్లు వినగానే ధన వంతులు ఉండే కాలనీలు అని అందరూ భావిస్తారు. కానీ, ఇక్కడ కూడా రెక్కాడితే డొక్కాడని పేదలు ఉంటున్న అనేక బస్తీలు ఉన్నాయి. కొన్ని సంవత్సరాలుగా గుడిసెలు, చిన్నపాటి నిర్మాణాలు చేసుకొని పక్కా గృహాల కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్నికల ముందు రాజకీయ నాయకులు ఆదుకుంటామని హామీ ఇచ్చి గెలిచిన తర్వాత వీరి గురించి మరిచిన ఘటనలు అనేకం ఉన్నాయి. కాగా, తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ మోడల్ కాలనీ ప్రకటించడంతో పేదల్లో ఆశలు చిగురించాయి. మోడల్ కాలనీ తమ బస్తీకి వరిస్తే జీవితాలు బంగారుమయం అవుతాయని భావిస్తున్నారు.

ఇంటికి రూ.5 లక్షలు

ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు ఖర్చు చేస్తారు. ఒక్కో బ్లాక్‌లో 16 ఇళ్లు నిర్మిస్తారు. 500 గజాల స్థలంలో ఒక బ్లాక్ నిర్మాణం జరుగుతుంది. ఇదంతా ఓ మోడల్ ప్రాజెక్ట్‌గా నిర్వహిస్తున్నారు. ఎటువంటి ఆటంకాలు ఏర్పడకుండా ఈ నిర్మాణాలు జరగాలని అధికారులు పగడ్బందీగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బస్తీవాసులు అనుకూలంగా ఉన్నారో లేదో సర్వేలో తెలుసుకోగా ఈ నాలుగు బస్తీల ప్రజలు తమకు ఇళ్లు కావాలని అంగీకారం తెలిపారు. ఈ ప్రాజెక్టుకు ఎంపికైన బస్తీలో నిర్మాణాలు ప్రారంభించే ముందు అక్కడ ఉన్న వాళ్లంతా తమ ఇళ్లు ఖాళీ చేసి మరో చోటకు వెళ్లాల్సి ఉంటుంది. ఇళ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత వారికి ఇళ్లను కేటాయిస్తారు. కట్టమైసమ్మనగర్‌లో 60 మంది, గురుబ్రహ్మనగర్‌లో 257 మంది, నవనిర్మాణ్ నగర్‌లో 38 మంది ఉన్నట్లుగా సర్వేలో నిర్ధారించారు. ఏ బస్తీ నిర్మాణాలకు అనుకూలంగా ఉందో, అధికారులు డిజైన్లు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక రూపంలో ప్రతిపాదించనున్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్టు ఎక్కడ నిర్మించాలన్నది అధికారులు ప్రకటిస్తారు.

అభ్యంతరాలు లేక పోలేదు

నందగిరిహిల్స్‌లోని గిరిజనులు ఉంటున్న గురుబ్రహ్మనగర్ పై చాలా కాలంగా అనేక వివాదాలు నెలకొన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో రాజీవ్ గృహ నిర్మాణాలు మొదలు పెట్టేందుకు ప్రభుత్వం శంకుస్థాపన చేశాక కోర్టు వివాదాలు ఎదురయ్యాయి. ప్రస్తుతం అన్ని సర్దుకున్నాయి. కానీ, నందగిరి హిల్స్ కాలనీవాసులు బస్తీకి మధ్య ఉన్న ఖాళీ స్థలంలో గ్రీనరీ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది నెరవేరుస్తే ప్రాజెక్ట్‌కు తమ అభ్యంతరం ఉండదని స్పష్టం చేశారు. మిగతా బస్తీలో కూడా కొన్ని వివాదాలు ఉన్నాయి. వీటిని అధిగమించేందుకు రెవెన్యూ అధికారులు కసరత్తు చేస్తున్నారు. కట్టమైసమ్మనగర్ స్థలం కూడా తమదేనని కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు కోర్టును ఆశ్రయించారు. కానీ, స్థలంలో మాత్రం ప్రభుత్వ సూచిక బోర్డులు ఉన్నాయి. వివిధ జిల్లాల నుంచి వచ్చిన వారు ఇక్కడ గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారు.

కోర్టు వివాదాలు లేని స్థలాలను అన్వేషిస్తున్నాం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు కోర్టు వివాదాలు లేని స్థలాలను అన్వేషిస్తున్నాం. ఇందులో భాగంగా నాలుగు బస్తీలు గుర్తించి ఆయా ప్రాంతాల్లో హౌసింగ్ బోర్డు అధికారులతో సర్వే నిర్వహిస్తున్నాం. హౌసింగ్ బోర్డు అధికారులు తుది నిర్ణయం తీసుకున్నాక ప్రభుత్వ ల్యాండ్ బ్యాంక్‌లో ఉన్న స్థలాన్ని బదలాయిస్తాం. అయితే, నిర్మాణాలను ఆటంకాలు కలగకుండా ఉండేలా న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

● అనితారెడ్డి, షేక్‌పేట తహసీల్దార్


గిరిజనులకు న్యాయం చేయండి

గతంలో రాజీవ్‌గృహాలను నిర్మిస్తామని అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. కొన్ని న్యాయపరమైన కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఇప్పుడు పరిస్థితులు బాగుపడ్డాయి. ఈ నేపథ్యంలో తమ బస్తీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలి. గిరిజనులకు ప్రభుత్వం న్యాయం చేయాలి. ఇందుకోసం అవసరమైతే ప్రభుత్వ పెద్దలను కలిసి వినతిపత్రం ఇస్తాం.

● గోపాల్‌నాయక్, గురుబ్రహ్మనగర్ బస్తీ అధ్యక్షుడు

శరవేగంగా సర్వే

ఖైరతాబాద్ నియోజకవర్గం జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ మోడల్ కాలనీ నిర్మాణానికి శరవేగంగా సర్వే జరుగుతోంది. వివాదాలు లేని బస్తీని ఎంపిక చేసేందుకు అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. అనుకూలంగా ఉండే బస్తీలో ప్రాజెక్ట్ మొదలు పెట్టనున్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని బంజారాహిల్స్ రోడ్డునెంబర్.2 సాగర్ సొసైటీలోని కట్టమైసమ్మనగర్, నందగిరిహిల్స్ ఆనుకుని ఉన్న గురుబ్రహ్మనగర్, ఫిలింనగర్‌లోని పటేల్‌నగర్ బస్తీ ఎదురుగా ఉన్న నవనిర్మాణ్ నగర్, జూబ్లీహిల్స్ రోడ్డునెంబర్.5లోని దుర్గాభవానీనగర్ బస్తీల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వే పూర్తి చేశారు. హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ్‌కుమార్, షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి, జీహెచ్‌ఎంసీ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొన్నారు. సర్వే పూర్తయిన బస్తీల్లో ఎలాంటి కోర్టు వివాదాలు లేకుండా నిర్మాణాలకు అనుకూలంగా ఉంటేనే వాటిని ఎంపిక చేస్తారు. ఇందిరమ్మ మోడల్‌కాలనీ ఇళ్ల నిర్మాణం జీ ప్లస్ 3 డిజైన్‌లో నిర్మిస్తారు.



గురుబ్రహ్మనగర్‌లో ఉన్న గుడిసెలు

కేవీబీ స్టేడియం అధికారిగా రాజ్‌వీర్ బాధ్యతలు



కీర్తి రాజ్‌వీర్

యూసుఫ్‌గూడ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియం అడ్మిన్ అధికారిగా కీర్తి రాజ్‌వీర్ శనివారం బాధ్యత లు చేపట్టారు. స్టేడియం అధికారిగా బాధ్యతలు నిర్వహించిన అలెగ్జాండర్ ఫ్రాన్సిస్ పదవీ విరమణ పొందడంతో మంచిర్యాలలో పనిచేస్తున్న రాజ్‌వీర్ బదిలీపై యూసుఫ్‌గూడ కేవీబీ ఇండోర్ స్టేడియానికి బదిలీ పై వచ్చి బాధ్యతలు చేపట్టారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

సరుకుల రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి

● ఏఎస్‌ఓ జ్యోతి

బోరబండ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): రేషన్ దుకాణాల నుంచి సరుకులు పొందే లబ్ధిదారులు కచ్చితంగా రసీదు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ ఖైరతాబాద్ సర్కిల్-7 అసిస్టెంట్ సప్లై ఆఫీసర్ జ్యోతి సూచించారు. బోరబండ ప్రాంతంలోని పలు రేషన్ దుకాణాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె లబ్ధిదారులతో మాట్లాడారు. ఆహారభద్రతా కార్డులున్న లబ్ధిదారులకు నిత్యావసరాల పంపిణీ తీరు పారదర్శకంగా నిర్వహించే లక్ష్యంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ఏఎస్‌ఓ జ్యోతి చౌకధరల దుకాణాల నిర్వహణను పరిశీలించారు. ఎక్కడైనా లోపాలుంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఆమె సనత్‌నగర్ ప్రాంతంలోని రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు.

ఉచితంగా గుండె పరీక్షలు

ఖైరతాబాద్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): అత్యవసర సమయాల్లో ఆపదతో వచ్చే పేదలకు తక్కువ ధరకు వైద్యం అందించి ఆదుకోవాలని సైఫాబాద్ ఏసీపీ సంజయ్‌కుమార్ సూచించారు. శనివారం లక్డీకాపూల్‌లోని శ్రీకర ఆస్పత్రిలో కొత్తగా ఏర్పాటైన కార్డియాలజీ విభాగాన్ని ఆయన ప్రారంభించారు. ఆస్పత్రిలో గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని, అవసరమైన వారికి కేవలం రూ.5వేలకే యాంజియోగ్రామ్ నిర్వహిస్తామని ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ రామేశ్వరి విశ్వకర్మ తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పి.భాను ప్రతాప్, చీఫ్ అనస్థిస్ట్ డాక్టర్ అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సహాయ ఉపకరణాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఓల్డ్‌మలక్‌పేట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు సంక్షేమ సహకార సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉచితంగా సహాయ ఉపకరణాలు మంజూరు చేసింది. అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బీశైలజ తెలిపారు. దివ్యాంగులు సంస్థ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ వెబ్‌పోర్టల్ తెరిచే ఉంది. ఈనెల 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ప్రతి లబ్ధిదారుడికి ఒక సహాయ ఉపకరణం మాత్రమే మంజూరు చేయబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు మలక్‌పేటలోని దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారిని లేదా అసిస్టెంట్ డైరెక్టర్‌ను సంప్రదించవచ్చని కోరారు.

రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు

● ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బేగంపేట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ఎంఎస్ మక్తాకు చెందిన సూర్యరాజ్(39) ప్రైవేట్ ఉద్యోగి. ఈనెల 4వ తేదీ రాత్రి 10.30 గంటలకు స్కూటర్‌పై సికింద్రాబాద్ నుంచి బేగంపేట వెళ్తున్నాడు. మహర్షి కళాశాల వద్దకు రాగానే స్కూటర్ అదుపు తప్పడంతో అతడు ఒక్కసారిగా కిందపడిపోయాడు. తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



ఎస్పీఆర్ హిల్స్ క్రీడాప్రాంగణంలో ముస్లింల ప్రార్థనలు, పాల్గొన్న కార్పొరేటర్

బోరబండ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): బక్రీద్ పండుగను ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బోరబండ, రహ్మత్‌నగర్ డివిజన్ల పరిధిలోని మసీదుల్లో ఉదయం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన సామూహిక ప్రార్థనల్లో ముస్లింలతో కలిసి కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి పాల్గొన్నారు.

ముస్లిం మతపెద్ద అహ్మద్ నక్‌బంది బక్రీద్ పండుగ విశేషాలను వివరించారు. పరిసర ప్రాంతాలకు చెందిన వందలాదిమంది ముస్లింలు ప్రార్థనలు చేశారు.

ప్రజల్లోకి ఐదు కార్యక్రమాలు : బీజేపీ



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్

బంజారాహిల్స్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): కేంద్రం చేపట్టిన అభివృద్ధి పనులను, ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఐదు కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేచినేని శ్రీనివాస్‌రావు అన్నారు. సాగర్ సొసైటీలోని బీజేపీ క్యాంపు కార్యాలయంలో శనివారం జూబ్లీహిల్స్ డివిజన్ కార్యకర్తలకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 11 సంవత్సరాలుగా పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా క్యాంపు నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. 'ఏక్ దేశ్ మే దో నిషాన నయిచలేగా' అనే నినాదంతో ఆర్టికల్ 370 ఎత్తివేయాలని, జమ్ముకాశ్మీర్ ఎప్పటికీ భారతదేశంలో అంతర్భాగమే అని దేశ ఐక్యత గురించి తన ప్రాణాలను వదిలిన మహనీయుడు 'డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్'ను పురస్కరించుకొని డివిజన్లో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కాంగ్రెస్ ఎమర్జెన్సీ పెట్టి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిన విధానాన్ని కూడా ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. సమావేశంలో బీజేపీ ఖైరతాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గడ్డం వెంకటస్వామి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త నీరజ, సీతల అనిల్ కుమార్, జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు ముద్దంగుల శ్రీనివాస్, దండగుల శ్రీనివాస్, కస్తూరి మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న షిజు అగస్టీన్

పంజాగుట్ట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక విద్యను బలోపేతం చేయడమే కాకుండా స్థానికంగా ఉన్న మహిళలకు ప్రీ స్కూల్ టీచర్లుగా ఉచిత శిక్షణ ఇచ్చి వారు పాఠశాలలు నెలకొల్పడానికి ఆర్థిక సహాయం అందించనున్నట్టు ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్(ఐప్సా) డైరెక్టర్ షిజు అగస్టీన్ తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గ్రామీణ విద్యా జ్యోతి భారత్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీ సోమశేఖర్, డైరెక్టర్లు శ్రీనివాస్ రాంబట్ల, రామకృష్ణతో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్ ఆపై చదువు పూర్తి చేసిన మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రీ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్య వ్యాపారమయం కావడంతో పాటు ప్రాథమిక విద్య నిర్లక్ష్యానికి గురవుతున్న నేపథ్యంలో నూతన విద్యా విధానానికి అనుగుణంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. మొదటి విడతగా తెలుగు రాష్ట్రాల్లో వంద ప్రీ స్కూల్స్ ప్రారంభించనున్నట్టు తెలిపారు. మౌలిక వసతులు, పాఠశాల అద్దె, టీచర్లకు జీతభత్యాల కోసం ఒక్కో పాఠశాలకు మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో శాటిలైట్ లింక్ ద్వారా మహిళలకు ఉచితంగా ఉపాధ్యాయ శిక్షణ ఇవ్వనున్నట్టు సోమశేఖర్ తెలిపారు. సమావేశంలో అవదేశ్‌శర్మ, మేఘారెడ్డి పాల్గొన్నారు.

శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్య రూపకాలు



భరతనాట్యం చేస్తున్న కళాకారిణి

మాదాపూర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): పచ్చనిచెట్లు.. ప్రకృతి అందాల మధ్యన మాదాపూర్‌లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. చెన్నై నుంచి వచ్చిన భరతనాట్య కళాకారిణి రాజేశ్వరి తన ప్రదర్శనలో స్వరజతి, జావళి, అర్ధనారీశ్వరం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శ్రీముఖి నృత్యాలయా నాట్యగురువు కుమారి మనస్విని కోసూరు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో రంగ పూజ, గజవదాన బెడువే, జయము జయము, ముద్దుగారే యశోద, గరుడ గమన, నారాయణతే నమో నమో, కృష్ణం కలయసఖి, కృష్ణ శబ్దం అంశాలను మనస్విని, అంజనా, రుక్మిణి, హిమశ్రీ, శ్రీలేఖ, భువన, సహస్ర, హరిణి, దివ్య, ఆరాధ్య, శ్రీనిక, రుత్విక, అన్విక, విజయ, పూర్వీక, మాన్విత, హరి హర మొదలైన కళాకారులు ప్రదర్శించి అందరిని మెప్పించారు.

అమ్మాయిల పరిచయం.. రూ.80 వేలు వసూలు

బంజారాహిల్స్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): జోడి యాప్‌లో అమ్మాయిల పరిచయమై రూ.80 వేలు వసూలు చేసి ముఖం చాటేసిన వారిపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్. 32లో నివసించే కోలా శ్రీకాంత్ సీటీఆర్‌ఎస్ఎస్ డాటా సెంటర్‌లోని మెయింటెనెన్స్ శాఖలో పనిచేస్తున్నాడు. ఏప్రిల్ 25న జోడి యాప్ చూస్తుండగా సోని అనే యువతి ఐడీ కనిపించింది. దానిని క్లిక్ చేయగా వాట్సాప్‌కు మెస్సేజ్ వెళ్లింది. కొద్దిసేపటికి సోని లైన్‌లోకి వచ్చి అతడితో మాట్లాడింది. కొన్నిరోజులు యువతి తన తల్లితో మాట్లాడమని ఓ ఫోన్ నెంబర్ ఇచ్చింది. శ్రీకాంత్ ఆమెతో మాట్లాడాడు. ఆమె మాటలు నమ్మదగ్గవిగా ఉండడంతో అనుమానం రాలేదు. ఇదిలా ఉండగా, తన కుమార్తెకు ఫీజు కట్టాలంటూ సోని తల్లి రూ.10 వేలు అడిగింది. నిజమే అనుకొని పంపించాడు. అనంతరం మూడు దఫాలుగా కొంత డబ్బు పంపించాడు. సోని మే 30న ఫోన్ చేసి తనను కలిసేందుకు పెద్దమ్మ తల్లి ఆలయం వద్దకు రావాలని కోరింది. కొద్దిసేపటికి రూ.46,500 పంపించాలని సూచించింది. మరోసారి రూ.26 వేలు అడిగింది. ఇలా రూ.80 వేలు పంపించాక సోని ఫోన్ పనిచేయలేదు. మోసపోయినట్టు గ్రహించిన శ్రీకాంత్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


పద్మారావు గౌడ్‌ను సన్మానిస్తున్న కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఉత్తమ డిగ్రీ కాలేజీగా తీర్చిదిద్దుతా

● ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

రెజిమెంటల్‌బజార్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఉత్తమ విద్యాసంస్థగా తీర్చిదిద్దేలా కృషి చేస్తానని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా నియమితురాలైన డాక్టర్.జి.బంగ్ల భారతి ఎమ్మెల్యేను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015లో తన కృషితో సీతాఫల్‌మండిలో జూనియర్, డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేశారని, కొత్త భవనాల నిర్మాణానికి రూ.29.75 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ అధ్యాపకులు పాల్గొన్నారు.


పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం సమర్పించిన బన్సీలాల్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ నేతలు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

సికింద్రాబాద్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ నేతృత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి పాటు పడుతున్నామని, తమకు తగిన గుర్తింపు నివ్వాలని బన్సీలాల్‌పేట్ డివిజన్ హస్తం నేతలు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు. శనివారం పండు గౌడ్, నారాయణ, ఎం.పి.సునీల్, అనిత, శ్రవణ్, రాజశేఖర్, డి.శ్రీనివాస్, జి.ఎల్.రమేష్, డాక్టర్ లాల్, రామ్, బాలకృష్ణ, కె.రమేష్, జగదీష్, జగదీశ్వర్‌లు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. వివిధ కాలనీలు, బస్తీల్లో మౌలిక సదుపాయాల మెరుగుకు కోట నీలిమ నేతృత్వంలో కృషి చేసినట్టు వెల్లడించారు. ఆమె మార్గదర్శకంలో తాము నిరంతరం చురుగ్గా ఉండడం వల్ల పార్టీపై, కాంగ్రెస్ నేతలకు ప్రజల్లో ఆదరణ మరింత పెరిగిందని, తమ సేవలు, శ్రమను గుర్తించి ప్రోత్సహిస్తే మరింత మంది నాయకులు ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుకు వస్తారని వారు వెల్లడించారు.


కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బీజేపీ నేతలు

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

అడ్డగుట్ట, జూన్ 7(ఆంధ్రజ్యోతి) : ప్రధాని పాలనలోని సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పోచయ్య యాదవ్ కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. శనివారం తుకారాంగేట్ వెంకట్‌నగర్‌లోని బీజేపీ అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రధానిగా మోదీ 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ అడ్డగుట్ట డివిజన్ నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి సాయన్న, శ్రీధర్, చిరంజీవి, వసంత, దుర్గ, హరి ప్రసాద్, విజయ్ కుమార్, జ్ఞానేశ్వర్, లక్ష్మణ్, కల్యాణి, మోహన్‌లను నాయకుల సమక్షంలో ఆయన శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మహేష్, నర్సింగ్‌రావు, కృష్ణ, కన్నాభిరాం, కళావతి, శ్యామల, ప్రేమలత, ఉదయ్ యాదవ్, రాజ్ కుమార్, వెంకటస్వామి, రవీందర్, శ్రీకాంత్, శ్రీనివాస్, శంకర్, సాయి, రమేష్, శ్యామ్‌లు పాల్గొన్నారు.

రైలుకింద పడి విద్యార్థి ఆత్మహత్యాయత్నం

● కాపాడిన ఆర్పీఎఫ్ పోలీసులు


జయవర్ధన్‌రెడ్డిని కాపాడిన పోలీసులు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జూన్ 7(ఆంధ్రజ్యోతి) : వ్యక్తిగత కారణాలతో ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవడానికి రైలు పట్టాలపైకి వచ్చిన వ్యక్తిని ఆ సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ పోలీసులు కాపాడారు. సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సరస్వత్ తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్‌కు చెందిన జయవర్ధన్ రెడ్డి బీటెక్ విద్యార్థి. శుక్రవారం రాత్రి సికింద్రాబాద్, లాలాగూడ రైల్వేస్టేషన్ల మధ్య రైలు పట్టాలపై నిలబడి ఆత్మహత్య చేసుకునే సమయంలో సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు కమలకార్, ధనుంజయ్‌లు గమనించి అతడిని సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. అనంతరం ఈ కేసును సికింద్రాబాద్ రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్‌కు అప్పగించారు. ఆ క్షణాల్లో ఆర్పీఎఫ్ పోలీసులు రాకపోతే అతడు రైలుకింద పడి ఆత్మహత్య చేసుకునేవాడని ఆర్పీఎఫ్ సీఐ తెలిపారు. ఎట్టకేలకు ఒక ప్రాణం నిలబెట్టిన కానిస్టేబుళ్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు

● ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బేగంపేట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ఎంఎస్ మక్తాకు చెందిన సూర్యరాజ్(39) ప్రైవేట్ ఉద్యోగి. ఈనెల 4వ తేదీ రాత్రి 10.30 గంటలకు స్కూటర్‌పై సికింద్రాబాద్ నుంచి బేగంపేట వెళ్తున్నాడు. మహర్షి కళాశాల వద్దకు రాగానే స్కూటర్ అదుపు తప్పడంతో అతడు ఒక్కసారిగా కిందపడిపోయాడు. తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అమ్మాయిల పరిచయం.. రూ.80 వేలు వసూలు

బంజారాహిల్స్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): జోడి యాప్‌లో అమ్మాయిల పరిచయమై రూ.80 వేలు వసూలు చేసి ముఖం చాటేసిన వారిపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్. 32లో నివసించే కోలా శ్రీకాంత్ సీటీఆర్‌ఎస్ఎస్ డాటా సెంటర్‌లోని మెయింటెనెన్స్ శాఖలో పనిచేస్తున్నాడు. ఏప్రిల్ 25న జోడి యాప్ చూస్తుండగా సోని అనే యువతి ఐడీ కనిపించింది. దానిని క్లిక్ చేయగా వాట్సాప్‌కు మెస్సేజ్ వెళ్లింది. కొద్దిసేపటికి సోని లైన్‌లోకి వచ్చి అతడితో మాట్లాడింది. కొన్నిరోజులు యువతి తన తల్లితో మాట్లాడమని ఓ ఫోన్ నెంబర్ ఇచ్చింది. శ్రీకాంత్ ఆమెతో మాట్లాడాడు. ఆమె మాటలు నమ్మదగ్గవిగా ఉండడంతో అనుమానం రాలేదు. ఇదిలా ఉండగా, తన కుమార్తెకు ఫీజు కట్టాలంటూ సోని తల్లి రూ.10 వేలు అడిగింది. నిజమే అనుకొని పంపించాడు. అనంతరం మూడు దఫాలుగా కొంత డబ్బు పంపించాడు. సోని మే 30న ఫోన్ చేసి తనను కలిసేందుకు పెద్దమ్మ తల్లి ఆలయం వద్దకు రావాలని కోరింది. కొద్దిసేపటికి రూ.46,500 పంపించాలని సూచించింది. మరోసారి రూ.26 వేలు అడిగింది. ఇలా రూ.80 వేలు పంపించాక సోని ఫోన్ పనిచేయలేదు. మోసపోయినట్టు గ్రహించిన శ్రీకాంత్ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



చిలకలగూడ ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


ప్రార్థనలు చేస్తున్న చిన్నారులు

భక్తి శ్రద్ధలతో బక్రీద్


బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్

సికింద్రాబాద్, బౌద్ధనగర్, జూన్ 7(ఆంధ్రజ్యోతి): బక్రీద్ పర్వదినాన్ని లష్కర్‌లో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లోని మసీదులు, ఈద్గాలు వేడుకలతో కళకళలాడాయి. బోయినపల్లి, బాలంరాయి, కార్ఖానా, సీతాఫల్‌మండి, బౌద్ధనగర్, మారేడుపల్లి, తిరుమలగిరి, బొల్లారం ప్రాంతాల్లో బక్రీద్ వేడుకలు జరిగాయి. బోయినపల్లిలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పాల్గొన్నారు. బాలంరాయిలో బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్ పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. చిలకలగూడ ఈద్గా మైదానంలో ముస్లిం పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. చిలకలగూడ బడే మసీదు, శ్రీనివాస్‌నగర్ మసీదు, బౌద్ధనగర్ కౌసర్ మసీదు, షాబాద్‌గూడ, మహ్మద్‌గూడ వద్ద మసీదుల్లో ముస్లిం సోదరులు, చిన్నారులు పాల్గొని నమాజ్‌ను చేశారు. ఈస్ట్‌జోన్ చిలకలగూడ డివిజన్ ఏసీపీ శశాంక్‌రెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్లు అనుదీప్, మధుసూదన్‌రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్లు రమేష్‌గౌడ్, పురేందర్‌రెడ్డి ముఖ్య కూడళ్లల్లో బందోబస్తును ఏర్పాటు చేశారు.


బొల్లారం ఈద్గా వద్ద శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు


ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

బొల్లారం..

త్యాగాలకు ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శనివారం బొల్లారంలోని ఈద్గా వద్ద ఘనంగా జరుపుకున్నారు. మత గురువు పండుగ విశిష్టత గురించి చెప్పే విషయాలను శ్రద్ధగా విన్నారు. కార్యక్రమంలో ఇమాం ఆసీఫ్ రజా, సెక్రటరీ మహ్మద్ ఇక్బాల్, జావీద్, మున్ను, అన్ను, అజ్జు భాయ్, లడ్డు బాబ తదితరులు పాల్గొన్నారు.

తుకారాంగేట్..

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తుకారాంగేట్‌లోని ఆయన నివాసంలో ముస్లీం పెద్దలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లీం సోదరులు ఎమ్మెల్యేకు మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు.

బోయినపల్లి..

బక్రీద్‌ను శనివారం ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పెన్షన్ లైన్ ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం శ్మశానవాటికలో తమ కుటుంబ సభ్యుల సమాధుల వద్ద పూలను సమర్పించి ప్రార్థనలు చేశారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో షకీబ్ హుస్సేన్, ఇమ్రాన్, చోటు, మౌలానా, సురేష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.


బోయినపల్లిలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన

● కంటోన్మెంట్ 1వ వార్డు పరిధిలోని పెన్షన్ లైన్‌లో ఉన్న మజీద్ వద్దకు చేరకున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కంటోన్మెంట్ 6వ వార్డులోని తాడ్‌బండ్ చౌరాస్తా దగ్గర ఉన్న మజీద్‌లో ముస్లీంలు ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.


మెట్టుగూడ డివిజన్‌లో బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జంతు వ్యర్థాలు చుట్టు పక్కల పరిసరాల్లో వేయకుండా మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత చిలకలగూడ మున్సిపల్ మైదానంలో ఉచితంగా పాలిథిన్ కవర్లు అందజేసి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.

- చిలకలగూడ, ఆంధ్రజ్యోతి

రైల్వేస్టేషన్‌లో మర్చిపోయిన నగల బ్యాగ్.. మహిళకు అప్పగించిన రైల్వే పోలీసులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 7(ఆంధ్రజ్యోతి) : రైల్వే స్టేషన్‌లో లభ్యమైన నగల బ్యాగ్‌ను ఆపరేషన్ అమానత్ కింద ప్రయాణికురాలికి సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ పోలీసులు అప్పగించారు. సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ సరస్వత్ తెలిపిన వివరాలు ప్రకారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ గేటు నంబరు 6లో ఒక బ్యాగ్ అనుమానాస్పద స్థితిలో ఉందని సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ పోలీసులకు సమాచారం అందింది. ఘటన స్థలానికి సికింద్రాబాద్ రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్, ఆర్పీఎఫ్ మహిళా ఎస్సై మెహక్, కానిస్టేబుళ్లు పంకజ్ కుమార్, శైలేందర్ కుమార్, బస్వజరాజులు వెళ్లి బ్యాగ్‌ను ఆపరేషన్ అమానత్ కింద స్వాధీనం చేసుకున్నారు. బ్యాగ్‌ను ఆర్పీఎఫ్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి చూడగా బ్యాగ్‌లో రూ.7 లక్షలు విలువ చేసే నక్లెస్, రూ.29 వేల నగదు, ఐడీకార్డు, ఇతర వస్తువులు ఉన్నట్లు తెలుసుకున్నారు. ఈ బ్యాగ్ గురించి వివిధ కోణంలో దర్యాప్తు జరుపగా నాందేడ్ ప్రాంతానికి చెందిన జకీయా బేగంకు చెందిందిగా గుర్తించారు. ప్రయాణికురాలు నాందేడ్ నుంచి సికింద్రాబాద్‌కు వచ్చిందని తెలిపారు. అనంతరం బ్యాగ్‌ను బాధితురాలికి అప్పగించారు. నగలతో ప్రయాణం చేసే సమయంలో ప్రయాణికులు అప్రమత్తంగా, ఉండాలని సీఐ సరస్వత్ ప్రయాణికులకు సూచించారు.


ప్రయాణికురాలికి నగల బ్యాగ్ అప్పగిస్తున్న ఆర్పీఎఫ్ పోలీసులు


కాచిగూడ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏడీఆర్ఎం ముత్యాలనాయుడు

కాచిగూడ రైల్వే స్టేషన్‌కు మరో గేట్ : ఏడీఆర్ఎం

బర్కత్‌పుర, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ రైల్వే స్టేషన్‌కు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా మరో గేట్ ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ డివిజన్ ఏడీఆర్ఎం ముత్యాలనాయుడు తెలిపారు. శనివారం కాచిగూడ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు. ప్లాట్‌ఫారాలు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, క్లాక్ రూమ్స్ తదితర వాటిని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం కాచిగూడ రైల్వే స్టేషన్‌కు రెండు ప్రధాన గేట్లు ఉండగా మరో గేట్‌ను కూడా ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. రైల్వే పార్సిల్ కార్యాలయం వద్ద గేట్‌ను ఏర్పాటు చేసి టికెట్ కౌంటర్‌ను కూడా నిర్మిస్తే ప్రయాణికులు నేరుగా స్టేషన్‌లోకి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. ఫీవర్ ఆస్పత్రి, రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ పక్క నుంచి నేరుగా కాచిగూడ రైల్వే స్టేషన్‌కు వెళ్లే అవకాశం ఉంటుందని, దీనివల్ల ప్రధాన రెండు గేట్ల వద్ద ప్రయాణికుల రద్దీ తగ్గుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ డీసీఎం అనిరుధ్, సీనియర్ డీఈఎన్ దుర్గాప్రసాద్, సీనియర్ డీఎంఈ కమల్‌కాంత్, సీనియర్ డీఈఈఎం కిరణ్‌కుమార్, సీనియర్ డీఎస్‌పీఈ సృజన్, స్టేషన్ డైరెక్టర్ కె.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

చిలకలగూడ, జూన్ 7(ఆంధ్రజ్యోతి): చిలకలగూడ, దూద్‌బావి, ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు గావించినట్లు క్యాంప్ కోఆర్డినేటర్ బి.నరసింగరావు తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3వరకు నిర్వహించే శిబిరంలో కిమ్స్ హస్పిటల్‌కి చెందిన వైద్య నిపుణులు గైనకాలజీ, పిడియాట్రిక్స్ ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్లు రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా అందజేస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.


వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, అల్వాల్ హిల్స్ అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి

వైభవంగా వెంకటేశ్వరస్వామి కల్యాణం

మచ్చబొల్లారం, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మచ్చబొల్లారం డివిజన్ అల్వాల్ హిల్స్‌లో శ్రీ పద్మావతి గోదా సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి కల్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సేయింట్ పాల్స్ స్కూల్ వద్ద నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో అల్వాల్ హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, రాజానర్సింహా రెడ్డి, శ్రీనివాసరావు, నర్సింగరావు, శ్రీనివాస్, రమేష్, కిరణ్ కుమార్, వెంకన్న, భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి, ప్రదీప్ రెడ్డి, రమేష్ కుమార్ కిషన్, దేవేందర్ రావు, బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.


పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

ముగిసిన వల్లభ గణపతి ఆలయ బ్రహ్మోత్సవాలు

మల్కాజిగిరి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి వసంతపురిలోని శ్రీ వల్లభ గణపతి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిశాయి. హంపీ విరూపాక్ష మహాసంస్థానం జగద్గురు శంకరచార్య భారతీ స్వామిజీ ఆధ్వర్యంలో ఉదయం గణపతి అధర్వణ శీర్షహోమం, మన్యుసూక్త హోమం, శాంతిపోషక హోమాలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, కుంబాభిషేకం, స్వామివారి సహస్రనామార్చన తదితర కార్యక్రమాలతో పాటు సాయంత్రం స్వామివారిని పురవీధుల ద్వారా భక్తుల సందర్శనార్థం ఊరేగించారు.

● స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి పాల్గొని ప్రత్యే క పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాజీ కౌన్సిలర్ మురళీధర్ రావు, ఎంఎస్ఆర్ ప్రసాద్, బాల్‌రెడ్డి, విశ్వనాధం, భిక్షపతి, రాజేశంగౌడ్, దయాకర్, యాదవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.